**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ)**

**కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 07.10.2025**

**అమరావతిలో ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) బృందం 2వ రోజు పర్యటన**

ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) బృందం రాజధాని అమరావతి పర్యటన వరుసగా 2వ రోజు కొనసాగింది. ఏడీబీ- వాటర్ & అర్బన్ డెవలప్మెంట్ సెక్టార్ బృందంలోని సభ్యులైన నోరియా సైటో(సీనియర్ డైరెక్టర్), మనోజ్ శర్మ(డైరెక్టర్), సంజయ్ జోషి(ప్రిన్సిపాల్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్), అశ్విన్ హోసూర్ విశ్వనాథ్(సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్)లు ఉదయం విజయవాడలోని సిఆర్డిఏ కార్యాలయంలో కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్, అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్, అమిలినేని భార్గవ తేజ్ ఐఏఎస్‌లతో సమావేశమయ్యారు.

అనంతరం బ్యాంకు బృందం అమరావతి సచివాలయంలో పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఐఏఎస్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఐఏఎస్, పరిశ్రమలు & వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఐఏఎస్. ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్ ఐఏఎస్‌లను కలిశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఐఏఎస్‌ను ఆయన ఛాంబర్‌లో ఏడీబీ బృందం కలిశారు. ఈ సమావేశాలలో సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్, అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ తేజ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సమావేశాలలో రాజధాని అమరావతి ప్రాజెక్టు పనులలో పురోగతి, ఏడీబీ అందజేస్తున్న ఆర్థిక సహకారం తదితర అంశాలను బృందంలోని సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

08 Oct 2025 - Page 5

వార్త బుధవారం 8, అక్టోబర్ 2025

# అమరావతిలో ఎడిబి బృందం రెండవ రోజు పర్యటన

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి,అక్టోబర్ 7: ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధి బృందం వరుసగా రెండవ రోజు రాజధాని అమరావతి పర్యటనను కొనసాగించింది. నీరు పట్టణాభివృద్ధి రంగానికి చెందిన నోరియా సైటో (సీనియర్ డైరెక్టర్), మనోజ్ శర్మ (డైరెక్టర్), సంజయ్ జోషి (ప్రిన్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్) మరియు అశ్విన్ హోసూర్ విశ్వనాథ్ (సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్) బృందం ఈ ఉదయం విజయవాడలోని దిళిదీతి కార్యాలయంలో సిఆర్‌డిఎ కమిషనర్ కె. కన్నబాబు, అదనపు కమిషనర్లు బి. సూర్య సాయి ప్రవీణ్ చంద్, మరియు అములినేని భార్గవ తేజ్, లను కలిశారు.





అనంతరం ఎడిబి ప్రతినిధి బృందం అమరావతిలోని సచివాలయంలో ఎస్. సురేష్ కుమార్, (మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ), పియూష్ కుమార్ (ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ), ఎన్ యువరాజ్, (పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి), మరియు రోనాల్డ్ రాస్ (ఆర్థిక శాఖ కార్యదర్శి) లను కలిసింది. ఈ బృందం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ను కూడా ఆయన ఛాంబర్‌లో కలిసింది. ఈ సమావేశాలలో ఎపిసిఆర్‌డిఎ కమిషనర్ కె. కన్నబాబు, మరియు అదనపు కమిషనర్ అమిలినేని భార్గవ తేజ్, పాల్గొన్నారు. చర్చల సందర్భంగా, ఎడిబి బృందం మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వివిధ అమరావతి రాజధాని నగర ప్రాజెక్టుల పురోగతిని మరియు వాటి అమలుకు ఎడిబి ఆర్థిక సహాయం మరియు మద్దతును సమీక్షించారు.

# ADB team reviews Amaravati's progress

**DC CORRESPONDENT**
VIJAYAWADA, OCT. 7

The delegation from Asian Development Bank (ADB) continued its visit of Amaravati on the second day on Tuesday, reviewing the on-going works in the capital region and the financial contribution of the Andhra Pradesh government.

The team, comprising Noria Saito (senior director), Manoj Sharma (director), Sanjay Joshi (principal Urban Development specialist), and Ashwin Hosur Vishwanath (senior project officer) of ADB Water and Urban Development sector, reviewed the progress at a meeting in the AP CRDA office in Vijayawada.

The ADB team members interacted with CRDA commissioner K. Kannababu and additional commissioners G. Suryasai Praveen Chand and Amilineni Bhargava Teja. Later, the delegation called on principal secretary (Municipal Administration and Urban Development) S. Suresh Kumar, principal secretary (Finance) Piyush Kumar, Industries and Commerce secretary N. Yuvaraj, and Finance secretary Ronald Ross, at the Secretariat in Amaravati.